# 2 నెలల్లో
# ఆర్ఆర్ఆర్ పనులు

- రెండున్నరేళ్లలో మామునూరు విమానాశ్రయం
- కేంద్ర మంత్రులు గడ్కరీ, రామ్మోహన్ హామీలు
- అనర్హత భయంతోనే అసెంబ్లీకి కేసీఆర్
- బీఆర్ఎస్ ఇక గతమే.. మరో పదేళ్లు రేవంతే
- సీఎం ఢిల్లీలో మీడియాతో మంత్రి కోమటిరెడ్డి



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్)కు సంబంధించిన పెండింగ్ అంశాలను పూర్తిచేసి, పనులను ప్రారంభించేలా చూస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆయన ఢిల్లీలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, రామ్మోహన్ నాయుడులను వేర్వేరుగా కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వారితో చర్చించారు. ఆయా పనులను వేగవంతం చేయాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ..భేటీల వివరాలను వెల్లడించారు. ఆర్ఆర్ఆర్‌కు కేంద్ర మంత్రివర్గ ఆమోదం లభించేలా చూడాలని గడ్కరీని కోరినట్లు వివరించారు. "ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి సంబంధించి గత ఏడాది డిసెంబరు 27న రూ.7,100 కోట్లతో ఐదు ప్యాకేజీలుగా టెండర్లను పిలిచారు. అటవీ అనుమతులను వేగవంతం చేయాలని, ఆర్థిక త్రైపాక్షిక ఒప్పందంపై సంతకం చేయాలని గడ్కరీని కోరాం. చౌటుప్పల్-అమన్‌గల్-షాద్‌నగర్-సంగారెడ్డి మీదుగా నిర్మిస్తున్న దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను ఖరారు చేయాలని విన్నవించాం" అని కోమటిరెడ్డి పేర్కొన్నారు.

**హైదరాబాద్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్**

"హైదరాబాద్-శ్రీశైలం 187 కిలోమీటర్ల రహదారిలో అమ్రాబాద్ పులుల అభయారణ్యం మీదుగా 62 కిలోమీటర్ల ఎలివేటెడెట్ కారిడార్ నిర్మించాలి. అటవీ ప్రాంతం కావడంతో అనుమతుల్లేక ఈ ప్రాంతంలో అభివృద్ధి జరగలేదు. ఈ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలివేటెడ్ కారిడార్ సౌకర్యవంతంగా ఉంటుంది" అని గడ్కరీని కోమటిరెడ్డి కోరారు. ఎలివేటెడ్ కారిడార్‌తోపాటు.. సోమశిల కేబుల్ బ్రిడ్జికి టెండర్లను ఆహ్వానించేందుకు గడ్కరీ సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. "పర్వతమాల కింద తెలంగాణకు ఎటువంటి ప్రాజెక్టులు లేవు. ఈ నేపథ్యంలో.. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి రెండు కిలోమీటర్లు, భువనగిరి కోటకు కిలోమీటరు, నల్లగొండ పట్టణంలోని హనుమాన్ కొండకు రెండు కిలోమీటర్లు, నాగార్జునసాగర్ ఆనకట్ట మీదుగా నాగార్జునకొండను కలుపుతూ ఐదు కిలోమీటర్లు, మంథనిలోని రామగిరి కోటకు రెండు కిలోమీటర్ల రోప్‌వే ప్రాజెక్టులను మంజూరు చేయాలి" అంటూ కేంద్ర మంత్రికి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. సీఆర్ఐఎఫ-సేతుబంధు పథకం కింద రూ.887.45 కోట్ల విలువైన 12 రహదారి పనులను మంజూరు చేయాలని, దీనిపై గత ఏడాది జూన్ 16న ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి లేఖ రాశారని కోమట్‌రెడ్డి గుర్తుచేశారు. అవి పెండింగ్‌లోనే ఉన్నాయని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో సేతుబంధన్ పథకం కింద ప్రతిపాదిత 12 ప్రాజెక్టులు మంజూరు చేయాలని గడ్కరీని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య కీలకమైన జాతీయ రహదారి ఎన్‌హెచ్-65పై ట్రాఫిక్ విపరీతంగా ఉందని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, దానిని ఆరులేన్లుగా విస్తరించాలని కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనికి గడ్కరీ స్పందిస్తూ.. రెండు ప్యాకేజీలుగా మచిలీపట్నం వరకు ఈ రహదారిని విస్తరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయం మంజూరు చేయడంపై కేంద్ర మంత్రి రామ్మోహన్‌కు వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. భూసేకరణ కోసం రూ.205 కోట్లను మంజూరు చేశామని వివరించారు. 15 రోజుల్లో భూసేకరణ పూర్తవుతుందని చెప్పారు. రెండున్నరేళ్లలో విమానాశ్రయాన్ని పూర్తిచేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని వెంకటరెడ్డి తెలిపారు.

మంత్రి కోమటిరెడ్డి విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. అనర్హత వేటు పడుతుందనే భయంతోనే కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు రావాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అనేది గతం అని.. బ్రహ్మదేవుడు దిగి వచ్చినా.. ఆ పార్టీని కాపాడలేరన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తానని కేసీఆర్ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. "కేసీఆర్ ఒక అంశాన్ని ఎత్తి చూపితే.. మేం పది అంశాలను సభ ముందు పెడతాం. దళిత ముఖ్యమంత్రి మొదలు.. ఎన్నో హామీలను కేసీఆర్ గంగలో కలిపేశారు. అసెంబ్లీలో వాటన్నింటినీ ఎండగడతాం" అని వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలవాలంటూ బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారని, ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అభ్యర్థులను నిలబెట్టకుండా.. బీజేపీకి ఓట్లు వేయించారని మండిపడ్డారు. సీఎం రేవంత్ నాయకత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.

# పాతబస్తీలో 30 కిలోల గంజాయి పట్టివేత

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, మార్చి 11:** గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయానే విశ్వసనీయ సమాచారం అందడంతో ఓ ఇంటిపై దాడి చేసినట్లు టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ అందే శ్రీనివాస రావు తెలిపారు. అదనపు డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాంపూర్‌కు చెందిన మహమ్మద్ యాసిన్ అధిక ఆదాయం పొందడానికి గంజాయిని సరఫరా చేస్తూ తప్పించుకు తిరుగుతున్నాడు. జైలుకు వెళ్లిన పద్ధతి మార్చుకోకుండా తన వ్యవహారాన్ని కొనసాగిస్తున్నాడు. ఇటీవల జైలు నుంచి విడుదలై హైదరాబాద్ హుస్సేనీ ఆలంలోని ముర్గీచౌక్‌లో నివాసం ఉంటున్నాడు. ఇక్కడ ఒక సెలూన్‌ను లీజుకు తీసుకుని జీవనోపాధి పొందుతున్నట్లు అందరిని నమ్మించాడు. సెలూన్ ద్వారా వచ్చే ఆదాయం సరిపోక పోవడంతో తిరిగి గంజాయి సరఫరా ప్రారంభించాడు. తన పాత సహచరులు ఒడిశా రాష్ట్రానికి చెందిన గోపాల్, ఉత్తమ్‌లతో కలిసి అక్కడ 30 కేజీ ల గంజాయిని కొనుగోలు చేసి నగరానికి వచ్చారు. గంజాయిని ధూల్‌పేట్ ప్రాంతానికి చెందిన కిషన్ అనే వ్యక్తికి విక్రయించేందుకు సిద్ధం చేసుకున్నారు. వీరి వ్యవహారంపై విశ్వసనీయ సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు హుస్సేని ఆలం పోలీసులతో కలిసి నిందితుని ఇంటిపై దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో 30 కేజీల గంజాయితోపాటు యాసిన్, గోపాల్, ఉత్తమ్‌ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. మరో నిందితుడు కిషన్ పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. నిందితుల వద్ద నుండి 4 సెల్ ఫోన్‌లు, ఓ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశం లో సౌత్-ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్ సైదాబాబు, హుస్సేనిఆలం ఇన్‌స్పెక్టర్ సురేందర్, ఎస్ఐలు పి సాయిరాం, ఎం మధు పాల్గొన్నారు




# నవభూమి
## తెలంగాణ
### అనుబంధం

12 మార్చి ,2025 బుధవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### అరిష్టాలు తొలగిపోతాయని
# పంచలోహ విగ్రహాల చోరీ

**ఎస్ఆర్‌నగర్ నవభూమి ప్రతినిధి, మార్చి 11:** అరిష్టాలు తొలగిపోతాయని.. పంచలోహ విగ్రహాలను ఓ ఇద్దరు మహిళలు చోరీ చేశారు. ఈ విగ్రహాల చోరి కేసును ఎస్ఆర్ నగర్ పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారు. భక్తుల రూపంలో వచ్చిన ఇద్దరు మహిళలు తమ మాటలతో అర్చకుడిని బోల్తా కొట్టించి దేవుళ్ళను ఎత్తుకెళ్లారు. సీసీటీవి ఫుటేజ్‌లో లభ్యమైన వీడియో దృశ్యాల ఆధారంగా దర్యాప్తు చేపట్టి ఆ మహిళా దొంగల్ని అరెస్ట్ చేసి వారి నుంచి పంచలోహ విగ్రహాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో.. ఏసీపీ వెంకటరమణ, ఎస్ఆర్ నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, డీఐ ఎం గోపాల్, డీఎస్సై సూరజ్‌తో కలిసి మీడియాకు వివరాలు వెల్లడించారు. ఎస్ఆర్ నగర్ సమీపంలోని గురుమూర్తినగర్‌లోని శ్రీ వినాయక టెంపుల్‌కు ఈనెల 8వ తేదీ ఉదయం బంజారాహిల్స్ ఎన్‌బీటీ నగర్‌కు చెందిన స్వర్ణలత(29), పావని(26)లనే ఇద్దరు మహిళలు భక్తుల వేషంలో వచ్చారు. గర్భగుడిలో పూజలు చేసిన అర్చకుడు నవీన్ కుమార్ తీర్ధ ప్రసాదాలను భక్తులకు పంచి పెడుతుండగా.. అదునుచూసి శివపార్వతుల పంచలోహ విగ్రహాలను స్వర్ణలత, పావని కాజేశారు. వెంట తెచ్చుకున్న చేతి సంచిలో పంచలోహ విగ్రహాలను వేసుకుని అక్కడి నుంచి ఉడాయించారు. కొద్ది సేపటి తర్వాత గర్భగుడిలోకి వెళ్లిన అర్చకుడికి అక్కడ దేవుళ్ళు కనిపించలేదు. ఆలయ ఈఓ నరేందర్ రెడ్డికి చెప్పగా ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు గుడిలోని సీసీటీవి ఫుటేజ్‌ను పరిశీలించారు. ఇద్దరు మహిళలు భక్తుల్లా వచ్చి ఈ చోరీకి



పాల్పడినట్లు గ్రహించారు. ఎన్‌బీటీ నగర్‌కు చెందిన స్వర్ణలత, పావనిలే చోరీకి పాల్పడినట్లు దర్యాప్తులో తేలడంతో మహిళలిద్దర్నీ అరెస్ట్ చేసి.. వారివద్ద నుంచి పంచలోహ శివపార్వతుల విగ్రహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. అరిష్టాలను అరికట్టేందుకే ఆది దంపతుల్ని ఎత్తుకెళ్ళాం గడిచిన రెండేళ్లలో స్వర్ణలత ఇంట్లో వరుసగా నలుగురు మరణించారు. తల్లిదండ్రులతో పాటు ఆమె ఇద్దరు సోదరులు వెంటవెంటనే చనిపోవడంతో ఇంటికేదో అరిష్టం ఉందని.. అందుకే ఇంటికి కీడు జరుగుతుందని స్వర్ణలత భావించింది. నిత్యం పూజలందుకునే మహిమాన్వితులైన ఆదిదేవుళ్లను గుడిలో నుంచి కాజేసుకుని ఇంటికి తెచ్చుకుని.. ఇంట్లో పెట్టుకుంటే అరిష్టాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయని భావించి ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో మహిళా దొంగలు వెల్లడించారు. పట్టుబడ్డ ఈ ఇద్దరు మహిళలకు గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదని ఏసీపీ వెంకటరమణ పేర్కొన్నారు. దేవాలయంలోని పంచలోహ విగ్రహాల చోరి కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన పోలీసులను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

### కుమారుడికి విషమిచ్చి.. కుమార్తెకి ఉరివేసి..
# హబ్సిగూడలో భార్యాభర్తలు బలవన్మరణం

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, మార్చి 11:**ఇద్దరు పిల్లలకు విషమిచ్చి చంపిన తర్వాత ఆ దంపతులు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనపై వారి బంధువులు సోమవారం రాత్రి ఫోన్ చేసి సమాచార అందించారని ఓయూ పోలీస్ స్టేషన్ సీఐ రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ సమాచారం అందుకుని ఇంటికి వెళ్లి చూడగా నలుగురు మృతి చెంది ఉన్నారని, అనుమానస్పద మృతులుగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులే చంద్రశేఖర్ రెడ్డి , కుటుంబ సభ్యుల ఆత్మహత్యకు కారణమని, ఇద్దరు పిల్లలను హ్యాంగ్ చేసి వారు చనిపోయిన తరువాత భార్య భర్తలు హ్యాంగ్ చేసుకున్నారని ఆయన తెలిపారు. గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి నష్టపోయిన చంద్రశేఖర్ రెడ్డి.. తరువాత ప్రైవేట్ కాలేజీలో లేచ్చరర్ గా ఉద్యోగం చేశారు. ఆరు నెలల క్రితం ఉద్యోగం మానేసి ఖాళీగా ఉన్నారు. చంద్రశేఖర్ రెడ్డి, ఆయన భార్య కవిత ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ చూస్తే ఫైనన్సియల్‌గా వెల్ సెటిల్డ్ అని, రూ.



5 లక్షలు కావాలంటూ చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను అడిగారని, వారు ఇస్తామని చెప్పారని.. భార్య కవిత ఆర్థిక ఇబ్బందులు గురించి తన కుటుంబ సభ్యులకు చెప్పలేదన్నారు. భార్య భర్తల మధ్య ఎలాంటి గొడవలు లేవని, సూసైడ్ నోట్‌లో ఆర్థిక ఇబ్బందులే కారణమని ఉందన్నారు. కవిత తల్లిదండ్రులు, చంద్రశేఖర్ తల్లి దండ్రుల నుంచి స్టేట్‌మెంట్స్ రికార్డు చేశామన్నారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తామని సీఐ రాజేందర్ తెలిపారు. గతంలో కుటుంబ సభ్యులకు అప్పులు ఉన్నాయని చెప్పారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

## 20 సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహితులు



**మోమిన్‌పేట్ మార్చి 11 (నవభూమి ప్రతినిధి)** ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని విద్యార్థులు ఉపాధ్యాయులు తెలిపారు. 20 సంవత్సరాల కిందట 2003..04పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం మండల పరిధిలోని ఎంకతల జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుమాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో చిన్నతనములో ఉన్న తీపి జ్ఞాపకాలను ఇప్పటికి గుర్తుండిపోతాయని అన్నారు. నేను కూడా ఈ విద్యార్థులకు చదువు ఉంటే ఎక్కడికైనా చేరుకోవచ్చని ఉపాధ్యాయులు అన్నారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు . చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వాళ్లందరూ వచ్చి ఒకరికొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. విద్యార్థి విద్యార్థినీలు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వారి వారి ఉపన్యాసాలను అందరితో పంచుకున్నారు. సుమారు70 మంది విద్యార్థులు కలుసుకోవడం జరిగింది.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన శ్రీ లక్ష్మీనరసింహ్మా స్వామి బ్రహ్మోత్సవాలు



**మోమిన్‌పేట్ మార్చి 11. (నవభూమి ప్రతినిధి) –** మోమిన్ పేట మండలం వెల్చాల్ గ్రామంలో గత మూడు రోజులుగా పులి లొంక శ్రీ లక్ష్మీనరసింహ్మా స్వామి జాతర మహోత్సవాలు జరిగాయి. అందులో భాగంగా సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా స్వామివారి రథోత్సవం గ్రామంలోని హనుమాన్ మందిరం నుండి రంగురంగుల దీపాలతో భాజా బజంత్రీలు, ఆటా పాటలతో, భజనలు చేస్తూ పోలీసుల బందోబస్తు మధ్య ఊరేగింపుగా పులిలొంక శ్రీ లక్ష్మీనరసింహ్మా స్వామి వారి ఆలయం వద్దకు మంగళవారం ఉదయం చేరుకుంది. మంగళవారం నాడు స్వామివారి కళ్యాణం వేద పండితులచే స్వామి వారి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. ఈ కళ్యాణం లో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు పార్టీలకతీతంగా జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పురఃప్రముకులు, పెద్దలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం పెరుగు వసంతంతో ఉట్టి కొట్టి జాతర మహోత్సవాలు ముగిసినట్టు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# వృద్ధులకు తక్షణమే నూతన పెన్షన్లు మంజూరు చేయాలి

- భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్





**పరిగి,మార్చి11 (నవభూమి)–** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం,రాష్ట్రంలో వెంటనే నూతన పింఛన్లను విడుదల చేయాలని వికారాబాద్ జిల్లా పరిగి మండల ఎంపీడీవో కార్యాలయం ముట్టడించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో వెంటనే నూతన పింఛన్లు మంజూరు చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం నేతలతో కలిసి వికారాబాద్ జిల్లా పరిగి మండల ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించిన ఆయన ముట్టడి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలో లేనప్పుడు ఒకలా అధికారంలో ఉన్నప్పుడు మరోలా ప్రవర్తిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ముఖ్యంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే అర్హులైన పెన్షన్దారులు అందరికీ నూతన పింఛన్లు మంజూరు చేయడంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చే పింఛన్లను డబల్ కు పెంచుతామని పిసిసి అధ్యక్షుని హోదాలో అనేక బహిరంగ సభల్లో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టి 14 నెలలు గడుస్తున్న గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పెన్షన్లనే ఇస్తూ నేటికీ రాష్ట్రంలో ఒక్క నూతన పింఛను కూడా మంజూరు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రంలో నూతన పింఛన్ల కోసం వివిధ ప్రమాదాల్లో తమ కాళ్లు చేతులు కోల్పోయి వికలాంగులుగా మారి సదరం సర్టిఫికెట్లు పొంది పెన్షన్ కోసం అనేకమంది వికలాంగులు భర్తను కోల్పోయి వితంతులుగా మారిన అనేకమంది వితంతు సోదరీమణులు వయసు మీద పడి వృద్ధాప్యంలోకి వెళ్లిన అనేక మంది వృద్ధులు ఎంతో ఆశగా నూతన పింఛన్ల కోసం ఎదురుచూపులు చూస్తుంటే నూతన పింఛన్లు మంజూరు చేయకుండా ప్రజాపాలన పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తన తీరు మార్చుకొని వైకల్యంతో కుంగిపోతున్న వికలాంగులకు భర్తను కోల్పోయి భరోసా కోల్పోయిన వితంతువులకు వృద్ధాప్యంలో ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు తక్షణమే నూతన పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ను 6000 లకు వితంతువుల వృద్ధుల పెన్షన్లను 4000 వేలకు పెంచాలని లేకుంటే భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ ఆధ్వర్యంలో నూతన పింఛన్ల మంజూరు కోసం పింఛన్ల పెంపు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తెలిపారు సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ ఆధ్వర్యంలో సంఘం మండల అధ్యక్షులు పసుల చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ ముట్టడి కార్యక్రమంలో సంఘం పరిగి నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మయ్య పరిగి మండల ఉపాధ్యక్షుడు నారాయణ, దోమ మండల అధ్యక్షులు చుక్కయ్య, వెంకటేష్ ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# బీసీ మహిళలకు ఉప కోట ప్రకటించాలని వినతి



**మంచిర్యాలజిల్లా –నవభూమి ప్రతినిధి–** బీసీ మహిళలకు ఉప కోట ప్రకటించాలని బిసి సంఘ జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలో కలక్టరేట్ సూపరిడెంట్ సంతోష్ కు వినతిపత్రం అందజేశారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ జనాభాలో 60% బీసీ జనాభా ఉంటే అందులో సగం బీసీ మహిళలే అయినప్పటికీ మహిళలకు పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు సముచిత స్థానం దక్కిన దాఖలాలు లేవని మండిపడ్డారు.బీసీ మహిళలకు ఉప కోట ప్రకటించకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు పెడితే అది కేవలం అగ్రకులాల మహిళా బిల్లుగా భావించవలసి ఉందని అన్నారు. బిజెపి ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ,ఎస్సీ,ఎస్టీ మహిళలకు వాటా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహిళా సమాజం ముందు బిజెపి ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు శాఖ పూరి భీమ్సేన్, అంకం సతీష్, పంపరి వేణుగోపాల్ పాల్గొన్నారు

# ఏసీబీ వలలో మెదక్ మున్సిపల్ అవినీతి ఆర్ఐ

- మ్యుటేషన్ కోసం 20 వేల లంచం డిమాండ్
- 12వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన ఆర్.ఐ జానయ్య
- అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన ఏసీబీ అధికారులు



**మెదక్ ప్రతినిధి నవభూమి :** మెదక్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆర్. ఐ గా విధులు నిర్వహిస్తున్న జానయ్య స్థలం మ్యుటేషన్ కోసం లంచం తీసుకుంటూ మంగళవారం ఏసీబీ వలలో చిక్కాడు వివరాలలోకి వెళితే మెదక్ మున్సిపాలిటీలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ గా పనిచేస్తున్న జానయ్య పట్టణానికి చెందిన ఒక ఓపెన్ ప్లాట్ మ్యుటేషన్ కోసం 12వేలు లంచం తీసుకుంటుండ గా ఏసీబీ అధికారులు వలపన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం మెదక్ పట్టణానికి చెందిన ధర్మగల్ల శివ కుమార్ ఇంటి స్థలాన్ని మ్యుటేషన్ చేయాలని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జానయ్యను కోరాడు. దానికి మున్సిపాలిటీ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జానయ్య రూ.20 వేలు లంచం డిమాండ్ చేశాడు.అందులో భాగంగా రూ.12 వేల ఒప్పందం కుదిరింది. దింతో బాధితుడు గత నెల 24 న ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బ్గళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్ఐ తన ఛాంబర్ లో బాధితుడు నుండి మున్సిపల్ ఆర్ఐ జానయ్య రూ.12 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాట్లు తెలిపారు. మెదక్ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఏకకాలంలో జానయ్య స్వస్థలం నల్గొండ సూర్యాపేటలో ఉన్న తన ఇంట్లో ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జానయ్యను అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నట్టు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు. ఈ సోదాలో సీఐలు వెంకటేశ్వర్లు, రమేష్ తో పాటు సిబ్బంది తదితరులు ఉన్నారు

# కసర బోయిన కొమరయ్య మృతదేహానికి నివాళులు అర్పించిన బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి మార్చి 11 (నవభూమి)-** రాయపర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసరబోయిన రాజయ్య తండ్రి కాసరబోయిన కొమ్మురయ్య అనారోగ్యంతో మరణించగా,వారి పార్థివ దేహానికి,పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు,తౌడిశెట్టి రామారావు మాజీ వర్ధణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్బిరాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్ మండల నాయకులు:- గారే బిక్షపతి,చెందు లింగయ్య,పోగులకొండ వేణు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభావంగా తోట్ల ఎల్లమ్మ తల్లి సహిత పరశురామ నాగ ప్రతిష్ఠ కార్యక్రమం




**వికారాబాద్ జిల్లా మార్చి 11 (నవభూమి) ప్రతినిధి-** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్ ఏ పల్లి గ్రామ పరిసరాల్లో ఎల్లమ్మ తోటలో తోట ఎల్లమ్మ తల్లి సహిత పరశురామ నాగ ప్రతిష్ట కార్యక్రమం గత వారం రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు కిసాన్ సెల్ అధ్యక్షులు జే రత్నారెడ్డి ఈషా హాస్పిటల్ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు వెంకట్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ధరూర్ మాజీ జెడ్పిటిసిలు పిఎసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి మాజీ కౌన్సిలర్ అనంతరెడ్డి వేణుగోపాల్ రెడ్డి సుజాత రెడ్డి డి సి సి బి డైరెక్టర్ పరశురాం నాయక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మంజుల రమేష్ కుమార్ వివిధ పార్టీల నాయకులు రాజకీయాలకతీతంగా ప్రజా ప్రతినిధులు భక్తులు హాజరయ్యారు

# ఓసి ముస్లీంలను బీసీ-ఈ జాబితాలో చేర్చాలి

**పాల్వంచ మార్చి 11 నవభూమి ప్రతినిధి:** రాష్ట్రంలో వెనుకబడి ఉన్న ఓసీ ముస్లీంలను బీసీ-ఈ జాబితాలో చేర్చాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అద్యక్షులు ఎండి. యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నవంబర్, డిసెంబర్ లలో రాష్ట్ర ప్రణాళికా విభాగం ఆద్వర్యంలో నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు 8, 80, 424(2.48 శాతం) ఓసీ ముస్లీంలుగా గుర్తించటం జరిగిందని, ఈ ముస్లీంలలో సయ్యద్, పఠాన్ లతో పాటు మరో 14 ఉపకులాలకు చెందిన వారున్నారని, వీరిలో దాదాపు 80 శాతం మంది ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లకు దూరమవుతున్నారని, ఈ వర్గాలలో ఉన్న అత్యంత పేద ముస్లీంలను గుర్తించి, బీసీ-ఈ లో స్థానం కల్పించే విధంగా నేటి నుంచి ప్రారంభం కానున్న శాసన సభ సమావేశాల.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

- పిల్లలకు ఆకలి విలువ తెలియాలి
- మొలుమురి శ్రీనివాస్




**రామగిరి మార్చి 11 నవభూమి:** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో అర్జీ-3 , ఏపిఏ ఏరియాలోని అడ్రియాల గనిలో మల్టి జాబ్ వర్కర్ గా పనిచేస్తున్న తాడబోయిన కుమారస్వామి శ్యామల గార్ల కూతురు జాశ్విక జన్మదినన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద మహిళకు ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రోజుల్లో శుభకార్యాలకు హంగు ఆర్భాటాలకు పోకుండా సేవా కార్యక్రమాల వైపు ఆలోచించడం చాలా గొప్ప విషయమని, ఈతరం పిల్లలకు ఆకలి విలువ, కష్టంలో ఉన్న వారికి సేవ చేయడంలో ఉన్న సంతోషం విలువ తెలియాజేయాలి అప్పుడే సమాజంలో వాళ్ళు ఉన్నత పౌరులుగా రూపుదిద్దుకుంటారని తెలిపారు. దీనిని ఆదర్శంగా తీసుకొని మరింత మంది యువత సేవా కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,మేకల మారుతి యాదవ్, ఆసం తిరుపతి,మామిడి హరీష్ తదితరులు పాల్గొన్నారు

# గుర్తింపు సంఘం ప్రతినిధులతో

# ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం



**రామగిరి మార్చి 11 నవభూమి:** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో మంగళవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా సెంటినరీ కాలనీలో గల క్వార్టర్స్ వెనుక భాగంలో శుభ్రపరచడం, జోన్-2 లో నీటి పైప్ లైన్ కొరకు తవ్విన గుంతలు పూడ్చి, నల్లా కనెక్షన్లు తిరిగి ఇవ్వడం, క్వార్టర్స్ కు సున్నం, రంగులు వేయించడం, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎస్టీ-2 క్వార్టర్స్ పైభాగంలో మరమ్మతులు చేయించడం. అడ్రియాల లాంగ్ వాల్ గని ఉద్యోగులకు లాంగ్ బూట్లు ఇప్పించడం, లాకర్స్ సౌకర్యం కల్పించడం, అడ్రియాల లాంగ్ వాల్ గని లో క్యాప్ ల్యాంప్స్ విడిభాగాలను అందుబాటులో ఉంచడం, సబ్ స్టేషన్, ఫ్యాన్ హౌస్, ఫిల్టర్ బెడ్ లకు సెక్యూరిటి గార్డులను నియమించడం, ఓసిపి-2 లో గ్రేడర్స్, డోజర్స్ ను అందుబాటులో ఉంచడం, జి.యం కార్యాలయానికి వివిధ సేవల కోసం వస్తున్న విశ్రాంత ఉద్యోగుల కోసం విశ్రాంతి గది, మరుగు దొడ్లను నిర్మించడం, అడ్రియాల లాంగ్ వాల్ నుండి వకీల్ పల్లి గని రహదారిలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను తొలగించడం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం, ఓసిపి-1, ఓసిపి-2 లో గత మూడు సంవత్సరాలకు సంబంధించి జనరల్ మజ్దూర్ (హెమ్), ఇ.పి. హెల్పర్, గ్రీజర్ పదోన్నతులు కల్పించడం, సెంటినరీ కాలనీలోని మార్కెట్ సెంటర్, తెలంగాణ సెంటర్ లలో బస్ షెల్టర్, మరుగుదొడ్లు నిర్మించడం లాంటి పది అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రాంచందర్, డి.తిరుపతి రావు, ఎస్.విజయ్ రాఘవ, భాస్కర రాజు, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, విభాగాధిపతులు, అధికారులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, యం.వి. ఎన్.ఎ.చంద్రశేఖర్, కె.వి.రామారావు, మతీన్ హుస్సేన్, పాల్గొన్నారు.

# ఘనంగా ఐటీసీ బంధన్ గ్రాడ్యుయేషన్ డే

- పినపాక ఎమ్మెల్యే పాయం, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం, ఐటీడీఏ పిఓ రాహుల్ హాజరు




**అశ్వాపురం మార్చి 11 నవభూమి:** బూర్గంపాడు మండలం ఐటిసి కళాభారతి నందు ఐటీసీ - బంధన్ సంస్థ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలకు వ్యాపార పరంగా చేయూత నిచ్చి వారికి ఆర్థికంగా, సమాజంలో మంచి గుర్తింపు తేవడం...అందుకు గాను బూర్గంపాడు భద్రాచలం, దుమ్మగూడెం, అశ్వాపురం మండలాలలో గల అర్హులైన నిరుపేద ఒంటరి మహిళలకు చేయుతను అందింనందుకు గాను నేడు ఐటీసీ కళవేదిక నందు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఐటిసి బంధన్ లబ్ధిదారులతో మాట్లాడి వారి నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఐటీసీ బంధన్ వారు సహకారం అందించడం వల్లనే ఈ రోజున మేము ఇలా ఉన్నామని, ఐటిసి బంధన్ సంస్థ ద్వారా లబ్ధి పొందిన పలువురు మహిళలు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు, ఎమ్మెల్యేలకు, ఐటీడీఏ పీవో కి తెలియజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఐటీసీ హెచ్ఆర్, జిఎం శ్యామ్ కిరణ్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు, పేదల కు ఆర్థిక సహకారం, విద్యార్థులు కు ఆర్థిక సహకారం అందిస్తున్నామని, ఇంకా గ్రామాల అభివృద్ధికి, పేద విద్యార్థుల అభివృద్ధికి, పేద విద్యార్థుల చదువుల విషయమై సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని, ఐటీసీ హెచ్ ఆర్, జిఎం.శ్యామ్ కిరణ్ పిలుపునిచ్చారు. అదేవిధంగా సి ఎస్ ఆర్ నిధులతో గ్రామాల్లో అభివృద్ధికి ఐటీసీ దోహదపడుతుందన్నారు. గ్రామంలో సిఎస్ఆర్ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐటీడీఏ పివో రాహుల్ మాట్లాడుతూ ఐ టి సి స్వచ్ఛంద సంస్థలు ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నట్లుగా వాటికి సంబంధించిన కార్యక్రమానికి తిలకించటానికి రమ్మంటే నేను అంతగా ఊహించలేదు కానీ ఐటీసీ బంధన్ ద్వారా పేద ఒంటరి మహిళలకు ఇంత చక్కటి కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ద్వారా సహకారం అందించటం చాలా బాగుందని, ఐటిసి ఇలాగే మంచి మంచి కార్యక్రమాలు చేయాలని సూచించారు. అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం పినపాక నియోజకవర్గానికి ఎటువంటి అవసరం ఉన్న ఐటీసీ కర్మాగారం యాజమాన్యం అడిగిన వెంటనే కాదనకుండా లేదనకుండా సహకారం చేస్తారని పేర్కొన్నారు.

# అంగ గంగ వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మహోత్సవం



**వికారాబాద్ జిల్లా మార్చ్ 11 (నవభూమి) ప్రతినిధి-** మోమిన్ పేట మండల పరిధిలోని వెల్ చాల్ గ్రామంలో వెళ్ళొచ్చిందా తెలంగాణ రెండో యాదగిరిగుట్ట పేరు సంపాదించుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పులి లొంక అడవిలో వెలసింది మంగళవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు,ఈనెల 6 న ప్రారంభమైన విగ్రహ ప్రతిష్టాపన ఊరేగింపు ఈనెల 7న అవాహిత దేవత పూజ ఈనెల 8న శ్రీ ద్వారకా జ్యోతిర్లింగములు యంత్ర స్థాపనే దేవత మూర్తుల స్థాపన 9 నాడు ధ్వజరోహణము బోనాలు పల్లకి సేవ 10 నాడు రథోత్సవము 11న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడానికి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నవాబుపేట నరోత్తం రెడ్డి మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ మాజీ ఎంపిటిసి విట్టల్ బిజెపి నాయకులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి వడ్ల నందు మండల బిజెపి అధ్యక్షుడు ఆశీ రెడ్డి సదానంద రెడ్డి ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బి విజయ్ కుమార్ కృష్ణ గొల్ల శేఖర్ పెంటయ్య రమేష్ ప్రతాప్ రెడ్డి వివిధ పార్టీల నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు

# కంతుల జంపి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి మార్చి 11 (నవభూమి):** రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కంతుల జంపి ప్రమాదవశాత్తు బైక్ ప్రమాదంలో గాయపడి,చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా,మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నా,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి .ఈ కార్యక్రమంలోబి రాయపర్తి పట్టణ అధ్యక్షులు లిమచ్చ రమేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆకుల సురేందర్రావు,మాజీ వర్ధణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్,మండల నాయకులు:-గారే బిక్షపతి,పీరని మారయ్య,చెందు లింగయ్య,పోగులకొండ వేణు,బైరుపాక కొమురయ్య గౌరీ ఎల్లయ్య మంద సంపత్ కొండేటి సమ్మయ్య అయిత చందుతదితరులు పాల్గొన్నారు

# కాగిత రహిత కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం

**రామగిరి మార్చి 11 నవభూమి:** సింగరేణి సంస్థలో ప్రవేశపెట్టనున్న ఇ-ఆఫీస్ విధానంలో భాగంగా సంస్థలోని వివిధ గనుల, విభాగాల కార్యాలయాలలో కాగిత రహిత కార్యకలాపాలు నిర్వహించడానికి ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న క్లరికల్ ఉద్యోగులకు మంగళవారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఎ. క్లబ్ నందు కార్పొరేట్ ఇ.ఆర్.పి. విభాగం సీనియర్ ప్రోగ్రామర్ కె.శంకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సులభతర కార్యాలయ విధానం అమలు చేయడంలో భాగంగా కాగిత రహిత సేవలు భద్రతతో నిర్వహించడమే కాకుండా, సకాలంలో సంబంధిత అధికారుల ఆమోదం పొందేలా ఇ-ఆఫీస్ విధానాన్ని రూపొందించారని, ఈ విధానం ద్వారా నోట్ ఫైళ్లు, ఉత్తర ప్రత్యుత్తరాలు ఒక కార్యాలయం నుండి ఇంకో కార్యాలయానికి క్షణంలో పంపించడమే కాకుండా త్వరగా ఉన్నతాధికారుల ఆమోదం లభించే అవకాశం ఉంటుందని వారు అన్నారు. అంతేకాకుండా ఈ పద్ధతిలో అధికారులు నిర్వహించిన అన్ని ఉత్తర



ప్రత్యుత్తరాలు, ఇతర కార్యకలాపాలు ఆన్లైన్లో భద్రంగా పొందు పరచ బడతాయని, ఈ విధానం ద్వారా కాగితాల వినియోగం చాలా వరకు తగ్గుతుందని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యం.వి.టి.సి. మేనేజర్ సుజీత్, పాల్గొన్నారు

# 25 సంవత్సరాల జర్నలిజానికి గౌరవ సన్మానం

- **ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ మాజీ అధ్యక్షులు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవుల పల్లి అమర్ చేతులమీదుగా సీనియర్ జర్నలిస్టు కడమంచి ఆనంద్‌కు ఘన సన్మానం**

**చేవెళ్ల, మార్చి 11 నవభూమి :** జర్నలిస్ట్‌గా 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో, అనేక మైలురాళ్ళను దాటుకుని వార్తలు, అభిప్రాయాలను సామాన్యుల దృక్కోణం నుండి వారి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అందించే జర్నలిజమే నిజమైన జర్నలిజం అని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ మాజీ అధ్యక్షులు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవుల పల్లి అమర్ అన్నారు. మంగళవారం ప్రగతి ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్( ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ ) సమావేశాలలో ఆయన మాట్లాడుతూ... సమాజంలో ప్రభుత్వ అధికారులకు తప్ప అనుక్షణం ప్రజా సమస్యలపై పోరాడుతు, ప్రజా సమస్యల పరిష్కారానికి, సమాజానికి మంచి చేయాలనే తపనతో సమాజసేవకై కృషి చేసే



జర్నలిస్టుకు పదవీ విరమణ ఉండదని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టుగా జర్నలిజంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ కడమంచి ఆనంద్‌ని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ మాజీ అధ్యక్షులు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవులపల్లి అమర్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు

# పొలం బాటలో విద్యుత్ అధికారులు

- **100 కే.వి ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన ఎస్ఈ, డీఈ**



**రామగిరి మార్చి 11 నవభూమి-** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో మంగళవారం ఎన్.పీ.డీ.సీ ఎల్ విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ఎస్.ఈ కె. మాధవరావు మంథని డివిజన్ డీ.ఈ వి.ప్రభాకర్ పొలం బాటలో పాల్గొని, రైతులతో ముచ్చటించారు. ఓవర్ లోడ్ తగ్గించడానికి ఈ ప్రాంతంలో నూతన వంద కే.వి ట్రాన్స్ఫార్మర్‌ను ఎస్.ఈ, డి.ఈ లు కలిసి ప్రారంభించారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి, రైతులకు రక్షణ చర్యలను అధికారులు వివరించారు. ప్రతి రైతు తొందరపడి విద్యుత్ విషయంలో అజాగ్రత్తగా ఉండవద్దని వారు కోరారు. ముఖ్యంగా ఫ్యూజ్ పోయినప్పుడు విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని, స్వతాగా ఫ్యూజ్



వేసుకోవద్దని వారు కోరారు. సర్వీస్ వైర్ కు జాయింట్ ఉండవద్దని కోరారు. నాణ్యతమైన కెపాసిటర్లు ఏర్పరచుకోవాలని కోరారు. పీవీసీ బాక్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులకు విద్యుత్ సమస్యలపై ఇబ్బందులు ఉంటే తమ ప్రాంతంలోని అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఈ కనకయ్య, రామగిరి ఏ.ఈ కే.మహేందర్ రెడ్డి,సబ్ ఇంజనీర్ కే.సతీష్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ ఏ నాగరాజు, లైన్ మెన్ లు ఏ శ్రీనివాస్, బి శివకుమార్, ఏ.ఎల్.ఎం లు రమేష్, ప్రభాకర్, అన్ మ్యాన్ లు జి చందు లక్ష్మణులు పాల్గొన్నారు

# రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి

**పాల్వంచ మార్చి 11 నవభూమి ప్రతినిధి:** రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని రైతు సంఘాల డిమాండ్ చేసాయి. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో డిమాండ్స్ తో కూడిన మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల అనుబంధ రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత 3 సంవత్సరాల క్రితం రైతులకు వ్యతిరేకంగా, బడా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా తెచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. రెండు సంవత్సరాల పాటు ఢిల్లీలో అనేక రాష్ట్రాల నుంచి రైతాంగం ఢిల్లీ నడిబొడ్డున పెద్ద ఎత్తున శాంతియుత నిరసన కార్యక్రమం చేయగా, దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తామని రాత పూర్వకంగా రైతు సంఘాలకు హామీ ఇచ్చి నిరసన కార్యక్రమాన్ని విరమింప చేసిందన్నారు. మళ్లీ అదే చట్టాలను అమల్లోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని, జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదా చట్టం పేరుతో చిన్న, చిన్న కారు రైతులను వీధిన పడేసే దుర్మార్గమైన చర్యలకు బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం.

## మహిళలకు ఆటల పోటీలు



**రామకృష్ణాపూర్- నవభూమి-** క్యాతనపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవమును పురస్కరించుకొని మంగళవారం పట్టణంలో స్థానిక ఠాగూర్ స్టేడియంలో పట్టణ మహిళలకు పలురకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. అలాగే పలువురి మహిళలకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.రాజు,పట్టణ రెండవ ఎస్ఐ లలిత, డిప్యూటీ ఇంజనీర్ సుమతీ, డాక్టర్ మానస,మందమర్రి యూపి హెచ్ సి డాక్టర్ మానస, కార్యాలయ సిబ్బంది,పట్టణ మహిళలు పాల్గొన్నారు

## ఏడాది గడుస్తున్నా ఉపాధ్యాయులకు అందని రెమ్యూనరేషన్

### వెంటనేఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలి, టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్ కుమార్



**మెదక్ ప్రతినిధి నవభూమి-** ఏడాది గడుస్తున్నా ఇప్పటి వరకు ఎస్ఎస్సి స్పాట్ వాల్యువేషన్ లో ఏ ఈ, సి ఈ, స్పెషల్ అసిస్టెంట్ ఇతర విధులు నిర్వహించినఉపాధ్యాయులకు ఏడాది గడుస్తున్నా నేటికి రెమ్యూనరేషన్ చెల్లించలేదని వెంటనే చెల్లించాలని టిఆర్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్ కుమార్ జిల్లా విద్యాధికారి వినతిపత్రం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ విద్య సంవత్సరానికి సంబంధించిన ఎస్ ఎస్ సి పరీక్షలు ఏప్రిల్ మొదటి వారంలో పూర్తి కానున్నాయి. ఆ వెంటనే మూల్యాంకణం కూడా ప్రారంభం కానున్నది ఈ నేపథ్యంలోరెమ్యూనరేషన్ డబ్బులు సత్వరం చెల్లించని పక్షంలో ఉపాధ్యాయుల మనోభావాలను పరిగణలోకి తీసుకొని ఈ సంవత్సరం ఎస్ ఎస్ సి స్పాట్ విధుల బహిష్కరణ కు తెలంగాణ రాష్ట్ర టీచర్ ఫెడరేషన్ సంఘ పక్షాన పిలుపు ఇవ్వవలసి వస్తుందన్నారు. కావున స్పాట్ రెమ్యూనరేషన్ డబ్బులు సత్వరం చెల్లించాలని సంఘ పక్షాన డిమాండ్ చేశారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి బైతి ఐలయ్య ఉన్నారు

## మనీష్ మరణం బాధాకరం- పోతినేని, నున్నా

**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 11:** మండలంలోని బారుగూడెం పంచాయతీ పరిధిలో గల శ్రీ సిటీలో నివాసం ఉంటున్న పిట్టల సుధాకర్- నిర్మల దంపతుల పెద్ద కుమారుడు పిట్టల మనీష్ కుమార్ (31) ఆదివారం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు అన్నారు. శ్రీ సిటీ లో మంగళవారం మనీష్ మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనీష్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కుంటరాజు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎర్రబెల్లి దయాకర్



**రాయపర్తి మార్చి 11 (నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలో కుంట రాజు రోడ్డు ప్రమాదంలో మరణించగా, ఈ రోజు వర్దన్నపేట పోస్ట్ మార్టమ్ మార్చురి వద్ద వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావుఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి మార్చి 11(నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలో గుండె బోయిన ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన. రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు భరోసా ఇస్తున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

### బాధితులకు బియ్యం నూనె పంపిణీ

**రాయపర్తి మార్చి 11 (నవభూమి ):** రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనపర్తి రమేష్ ఇటీవల అనారోగ్యం తో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసినఎస్ ఆర్ ఆర్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబిపరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ ముఖ్య నాయకులు గబ్బేట యాకయ్య, కొమ్ము రాజు, సంకినేని ఎల్లస్వామి, స్థానిక నాయకులు అయిన సదా శ్రీనివాస్, సుభాష్ రెడ్డి, పోలేపక బిక్షపతి, గౌని అఖిల్, కంచర్ల ఐలయ్య, కైల ప్రశాంత్, గిద్దె యాకయ్య, బూడిద యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కసర బోయిన కొమరయ్య మృతదేహానికి నివాళులు అర్పించిన బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి మార్చి 11 (నవభూమి)** రాయపర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసరబోయిన రాజయ్య తండ్రి కాసరబోయిన కొమ్మురయ్య ఆనారోగ్యంతో మరణించగా,వారి పార్థివ దేహానికి,పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు,తౌడిశెట్టి రామారావు మాజీ వర్ధణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్బిరాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్ మండల నాయకులు:- గారే బిక్షపతి,చెందు లింగయ్య,పోగులకొండ వేణు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కమిషన్ల కోసమే తప్ప ప్రజలకోసం ప్రభుత్వం పనిచేయడం లేదు

### మధిర కీర్తిని పెంచేలా గత ఎమ్మెల్యేలు పనిచేశారు జడ్పీ చైర్మన్

**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి11 :** రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ల కోసమే తప్ప ప్రజల కోసం పనిచేయడం లేదని ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ ఆరోపించారు. ఎర్రుపాలెంలో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు అదే ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఒక్క సంక్షేమ పథకం కూడా పూర్తిగా ఇవ్వకపోగా ప్రశ్నిస్తున్న ప్రతిపక్షంపైనే ఎదురుదాడికి దిగుతున్నారన్నారు. తాము చేసిన పను లకు15 నెలలుగా బిల్లులు చెల్లించడం లేదని డిప్యూటీ సీఎం చాంబర్ ముందు కాంట్రాక్టర్లు ఆందోళనకు దిగే పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు. 420 హామీలు ఇచ్చి హామీలను గాలికి వదిలేసి పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మార్చుకొని ప్రజలకోసం పనిచేయా లన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత వచ్చిందని ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంతత్వరగా వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వం లేదన్నారు. అనంతరం మండల పరిధిలోని ఇనగాలి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరై వధువును ఆశీర్వదించారు. సమా వేశంలో మాజీ జడ్పీటీసీ శీలం కవిత,పార్టీ కార్యదర్శి యన్నం శ్రీనివాస రెడ్డి,మాజీ ఎంపీటీసీ సంక్రాతి కృష్ణరావు,వేమిరెడ్డి బాలరాఘవ రెడ్డి,తిరుపతి రావు,బొర్రా నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు



